క్లుప్తంగా

వలంటీర్ల రాజీనామాలు

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని ఎ.పోలవరం సచివాలయం పరిధిలో 13 మంది వలంటీర్లు తమ ఉద్యోగాలకు సోమవారం రాజీనామా చేశారు. ముందుగా వలంటీర్లు సర్పంచ్ బుద్దాల సీతారామరాజు వద్దకు వెళ్లి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక అధికారులకు రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రభుత్వ పథకాలను పేదలకు చేరవేస్తున్న తమపై ప్రతిపక్షాలు కక్ష కట్టి అసత్య ఆరోపణలు చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.

10 మంది రాజీనామా

కొయ్యలగూడెం: కొయ్యలగూడెం మండలం పరింపూడి పంచాయతీ పరిధిలోని 10 మంది వలంటీర్లు సోమవారం తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వలంటీర్లు తమ రాజీనామా లేఖలను అధికారులకు అందజేశారు.

ఏడుగురు రాజీనామా

బుట్టాయగూడెం: పులిరామన్నగూడెం గ్రామ సచివాలయ పరిధిలో ఏడుగురు వలంటీర్‌లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు.

ముగ్గురు రాజీనామా

కుక్కునూరు: కుక్కునూరు మండలంలో మరో ముగ్గురు వలంటీర్లు తమ రాజీనామాలు సమర్పించారు. మాధవరం పంచాయతీ చీరవెల్లి గ్రామానికి చెందిన వలంటీర్లు గొంది సంతోష్, సరియం రాజు, గంజి బుజ్జి తమ రాజీనామా పత్రాలను సచివాలయ సెక్రటరీకి అందించారు.

పోలవరానికి రెండు నామినేషన్లు

బుట్టాయగూడెం: పోలవరం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి సోమవారం ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థులు సరియం రామ్మోహన్‌రావు, కారం మల్లేశ్వరరావు ఒక నామినేషన్ సెట్ చొప్పున ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.సూర్యతేజకు అందజేశారు. కాగా ఇప్పటివరకు పోలవరం అసెంబ్లీకి సంబంధించి మొత్తం 5 నామినేషన్లు దాఖలయ్యాయి.

సారా విక్రేతపై కేసు నమోదు

టి.నరసాపురం: నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి.దుర్గా మహేశ్వరరావు తెలిపారు. మల్లప్పగూడెం గ్రామంలో సోమవారం దాడి చేసి 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని, మల్లప్పగూడానికి చెందిన తాటి వెంకటేశ్వరరావుపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

అయ్యప్పస్వామి గ్రామోత్సవం

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం శ్రీఅయ్యప్పస్వామి వారి దేవస్థాన 11వ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం గ్రామోత్సవం నిర్వహించారు.

పదిలో గురుకుల విద్యార్థులదే హవా

కామవరపుకోట: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కామవరపుకోట మండలంలో 74 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. మండలంలో 344 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సాయిన నేహశ్రీ రామసాయి 576 మార్కులతో మండలం మొదటి స్థానం సాధించింది.

కొయ్యలగూడెంలో 75.84 శాతం ఉత్తీర్ణత

కొయ్యలగూడెం: కొయ్యలగూడెం మండలం పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 75.84 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో జె.సురేస్‌బాబు తెలిపారు. మొత్తం 799 మంది పరీక్షలకు హాజరుకాగా 606 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. బయ్యనగూడెం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎస్.పావనిదుర్గ 576 మార్కులతో మండల ప్రథమ స్థానం సాధించింది.

చింతలపూడిలో...

చింతలపూడి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో 83.52 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో జి.రామారావు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు 1,281 మందికి గాను 1,070 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో నాగిరెడ్డిగూడెం బాలికల గురుకుల పాఠశాలకు చెందిన కె హనీ, ఎం అనురాధ 584 మార్కులు సాధించగా తేజస్వి 582 మార్కులు సాధించినట్లు తెలిపారు.

జంగారెడ్డిగూడెంలో బాలురదే హవా

జంగారెడ్డిగూడెం: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జంగారెడ్డిగూడెం బాయ్స్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. చింతపల్లి ప్రశాంత్ 580 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు లోవకుమారి తెలిపారు. 56 శాతం ఉత్తీర్ణత శాతం సాధించినట్లు చెప్పారు.


నేహశ్రీ రామసాయి (576) కామవరపుకోట


ఎస్.పావనిదుర్గ (576) బయ్యన్నగూడెం


తేజస్వి (582), నాగిరెడ్డి గూడెం గురుకుల పాఠశాల


చింతలపల్లి ప్రశాంత్ (580) జంగారెడ్డిగూడెం హైస్కూల్


అనిశెట్టి తేజస్విని (567), శ్రీనివాసపురం


కుప్పాల రాజు (576), రంగాపురం


నవ్యశ్రీలక్ష్మి (549), జీలుగుమిల్లి మండలం


ఎస్.జ్యోతిక (578) మక్కినవారిగూడెం

జంగారెడ్డిగూడెం గురుకుల పాఠశాలలో 91శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ తెలిపారు. తగరం సంజన 571 మార్కులు, అంబాలం లహరి 570 మార్కులు సాధించారన్నారు.

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని 412 మంది పరీక్షలకు హాజరుకాగా 289 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో రాముడు తెలిపారు. శ్రీనివాసపురం హైస్కూల్‌కు చెందిన అనిశెట్టి తేజస్విని 567 మార్కులు సాధించింది.

లింగపాలెం మండలంలో...

లింగపాలెం: లింగపాలెం మండలం 87.32 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవోలు కె.రామారావు, జే రవీంద్ర తెలిపారు. 455 మంది పరీక్షలకు హాజరుకాగా 377 మంది ఉత్తీర్ణులయ్యారని, వెల్లడించారు. రంగాపురం హైస్కూల్ విద్యార్థి కుప్పాల రాజు 576 మార్కులతో ప్రథమ స్థానం సాధించాడన్నారు.

బుట్టాయగూడెం మండలంలో...

బుట్టాయగూడెం: బుట్టాయగూడెం మండలంలో 78.8 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో టి.బాబూరావె తెలిపారు. 661 మంది పరీక్షలకు హాజరుకాగా 521 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. జీలుగుమిల్లి మండలంలో 367 మంది పరీక్షలకు హాజరుకాగా 233 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు కె.శ్రీనివాసరావు, ఎస్.బుచ్చియ్య తెలిపారు. జీలుగుమిల్లిజెడ్పీపాఠశాలకు చెందిన ఎస్.నవ్యశ్రీలక్ష్మి 549 మార్కులు సాధించినట్లు చెప్పారు.

పోలవరంలో 82 శాతం ఉత్తీర్ణత

పోలవరం రూరల్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పోలవరం మండలం 82 శాతం ఉత్తీర్ణత సాధించింది. గూటాల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని గగ్రే సాయి తన్మయి 587 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించింది.

టి.నరసాపురం: టి.నరసాపురం మండలం 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో టి.రామ్మూర్తి తెలిపారు. అప్పలరాజుగూడెం బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. తిరుమిల్లి జగన్నాథమ్ 584 మార్కులతో మండల ప్రథమ స్థానం సాధించాడు.

83.25 శాతం ఉత్తీర్ణత

ద్వారకాతిరుమల: మండల విద్యార్థులు 83.25 శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యధికంగా జి.కొత్తపల్లిలోని ఓరియంటల్ ఉన్నత పాఠశాల 93.75 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.లీలాకుమార్ తెలిపారు. విద్యార్థిని రాచూరి కృష్ణతేజ 574 మార్కులు పొంది ప్రథమ స్థానం సాధించగా, రాచూరి కృష్ణ చైతన్య 573 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించినట్టు తెలిపారు.


రాచూరి కృష్ణతేజ (574), జి.కొత్తపల్లి

సంక్షేమ ప్రజాపాలనకు పునరంకితమవుతాం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలరాజు

కొయ్యలగూడెం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రుణం తీర్చుకోవడానికే మా శేషజీవితాన్ని అంకితం ఇస్తామని, సంక్షేమ ప్రజా పాలనకు పునరంకితమవుతామని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, రాజ్యలక్ష్మి దంపతులు పేర్కొన్నారు. సోమవారం రాత్రి పొంగుటూరు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ శ్రేణుల సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ నా రాజకీయ జీవితంలో కక్ష సాధింపు చర్యలకు పూనుకోలేదని, అదే నేడు నాకు శ్రీరామరక్షగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. రాజ్యలక్ష్మి ఎంపిక నూటికి నూరుపాళ్లు జగనన్న తీసుకున్న అత్యుత్తమమైన నిర్ణయంగా బాలరాజు అభివర్ణించారు. 24వ తేదీ ఉదయం 10.39 గంటలకు రాజ్యలక్ష్మి నామినేషన్ వేస్తారని, పార్టీ శ్రేణులు వేలాదిగా హాజరై విజయవంతం చేయాలని నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాథరావు పిలుపునిచ్చారు.

గుడ్లగురవమ్మకు విశేష పూజలు

కామవరపుకోట: కామవరపుకోట శివారు పాతూరు వాలి సుగ్రీవుల గట్టు సమీపంలోని గుడ్ల గురవమ్మ అమ్మవారి ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

గడపగడపకు వైఎస్సార్ సీపీ ప్రచారం







విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థులు తెల్లం రాజ్యలక్ష్మి (పోలవరం), కంభం విజయరాజు (చింతలపూడి), తానేటి వనిత (గోపాలపురం)

బుట్టాయగూడెం: ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూస్తే ప్రతిపక్ష నేత చంద్రబాబు వెన్నులో వణుకు పుడుతుందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. జీలుగుమిల్లి మండలంలోని వంకవారిగూడెం, మడకవారిగూడెం, తాటియాకులగూడెం, జీలుగుమిల్లి, పి.రాజవరం గ్రామాల్లో సోమవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు.

గత పాలనకు, జగన్ పాలనకు తేడా గమనించాలి

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని 18వ వార్డులో సోమవారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య ఆధ్వర్యంలో 18వ వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా విజయరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనకు, జగన్ పాలనకు తేడాను గమనించాలన్నారు.

కామవరపుకోట: పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అన్నారు. సోమవారం కామవరపుకోట గ్రామపంచాయతీ కొండగూడెం బీసీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

నా ప్రతి అడుగూ... ప్రజా సేవ కోసమే

ద్వారకాతిరుమల: నా ప్రతి అడుగూ ప్రజా సేవ కోసమే.. వేస్తానని మంత్రి తానేటి వనిత అన్నారు. గోపాలపురం మన ఆడపడుచు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బుట్టాయిగూడెం, గుళ్లపాడు, నారాయణపురం, ద్వారకానగర్, మత్తేవారిగూడెం, ఎం.నాగులపల్లి గ్రామాల్లో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం జగనన్న పరితపిస్తున్నారని, మళ్లీ ప్రజలు ఆయన్ను ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, ప్రతాపనేని వాసు, చిగురుపల్లి శామ్యూల్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జంగారెడ్డిగూడెం రూరల్ మండల కమిటీ నియామకం

ఏలూరు టౌన్: వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ళ నాని ఆదేశాల మేరకు చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డిగూడెం మండల కమిటీని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. చింతలపూడి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కంభం విజయరాజు పర్యవేక్షణలో నూతన కమిటీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తుంది.

జంగారెడ్డిగూడెం రూరల్ మండల కమిటీ

వైఎస్సార్‌సీపీ జంగారెడ్డిగూడెం రూరల్ మండల అధ్యక్షుడిగా వామిశెట్టి హరివెంకటసత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా మారుమూడి రామారావు, ఇర్ల శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా పెన్నాడ రాంబాబు, లక్కాబత్తుల వెంకటరామయ్య, సత్రం ప్రసాద్, కోశాధికారిగా దల్లి టీఆర్ హరిష్‌రెడ్డి, కార్యదర్శులుగా చల్లా రామకృష్ణ, పాపోలు వెంకటేశ్వరరావు, దండు నాగరాజు, కాటూరి జాన్‌రాజు, కనపర్తి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులుగా బండారు సుబ్బారావు, వేటుకూరి పెద్ద శ్రీనివాసరావు, ప్రత్తిపాటి రాజారావు, యర్రమాల సీతారాముడు, నిమ్మ రామకృష్ణరెడ్డి, కొసనం అబ్బులు, పలుసులేటి సత్యనారాయణ, చంద్ర వెంకటేశ్వరరావు, చింతకాయల మల్లేశ్వరరావు, పోతునూరి శ్రీనివాసరావు, వేముల వెంకట సత్యనారాయణ, కట్టా శేఖర్, ప్రొద్దుటూరి మోహన్‌రావు, వెమ్మసాని భాస్కరరెడ్డిని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

పార్టీ అనుబంధ విభాగాల పదవులు

పార్టీ మహిళా విభాగం అధ్యక్షులు గుబ్బల సత్యవతి, యువజన విభాగం అధ్యక్షుడు ఎలికే పవన్, రైతు విభాగం అధ్యక్షుడు సురవరపు రాంబాబు, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు విజ్జుమూరి కిరణ్ కిషోర్, బీసీ విభాగం అధ్యక్షుడు చనమాల రాజేష్, ఎస్సీ విభాగం అధ్యక్షుడు నల్లమెల్లి యేసు పాదం, ఎస్టీ విభాగం అధ్యక్షుడు భూక్యా గణేష్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వల్లి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు అత్యం ఎస్ఆర్ఎస్‌వీఎస్ గుప్త, ప్రచార విభాగం అధ్యక్షుడు అడవికొట్టు చంద్రశేఖర్, సేవాదళ్ అధ్యక్షుడు పిల్లి రామకృష్ణను నియమించారు.

సవరణ

ది.21.01.2024న సాక్షి దినపత్రికలో ప్రకటించిన ... PACS వారి ప్రకటనలో S-Mart ... రూ.40,000 ... [illegible] ... S-Mart ... 40,000 ... [illegible]